## సధర్లాండ్‌కు యస్.బి.ఐ.టి.

# విద్యార్థుల ఎంపిక





జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

మంగళవారం 31 డిసెంబర్ 2024



# సర్కార్‌పై తిరుగుబాటు

- రోడ్డెక్కిన ఉద్యోగులు, కార్మికులు, రైతులు
- తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్
- కొంచెం కూడా స్పందించని ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం**

ఏడాది కాలానికే కాంగ్రెస్ పాలనపై రాష్ట్రంలో తిరుగుబాటు మొదలైంది. సకలవర్గాలు సమ్మెబాట పట్టాయి. సంవత్సరంపాటు ప్రజాపాలన గొప్పగా సాగిందంటూ కాంగ్రెస్ పాలకులు సంబురాలు చేసుకున్నప్పటికీ ఆ సంతోషాల జాడలు ప్రజల్లో మాత్రం ఎక్కడా కనిపించడం లేదు. పైగా 'మా సమస్యలను పరిష్కరించండి మహాప్రభో..' అంటూ అన్నివర్గాల ప్రజలు నిత్యం రోడ్డెక్కుతున్నారు. ప్రస్తుతం ఒక్కరు కాదు.. ఇద్దరు కాదు.. - మిగతా3లో



# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు.

## కానిస్టేబుల్‌కు గుండెపోటు...

**హైదరాబాద్ :** గత కొంత కాలంగా తెలంగాణ పోలీస్ శాఖలో సిబ్బంది వరుస ఆత్మహత్యలతో మృతి చెందుతున్న సంగతి తెలిసిందే. ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు వేర్వేరు ఘటనల్లో ఆదివారం ఇద్దరు హెడ్‌కానిస్టేబుళ్లు ఆత్మహత్య చేసుకుని మృతి చెందారు. విషం తాగి ఒకరు, ఉరేసుకుని మరొకరు ఆత్మహత్యకు పాల్పడ్డారు. అప్పుల బాధ తాళలేక కుటుంబంతో కలిసి ఏఆర్ కానిస్టేబుల్ బాలకృష్ణ ఆత్మహత్యాయత్నం చేశాడు. కుటుంబానికి విషం ఇచ్చి, తాను మాత్రం ఉరి వేసుకున్నాడు. దీంతో బాలకృష్ణ మృతి చెందాడు.. ఆయన కుటుంబం ఆసుపత్రిలో ప్రాణాలతో పోరాడుతుంది. ఇక కొల్చారం పోలీస్‌స్టేషన్‌లో హెడ్‌కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న కాటూరి సాయికుమార్ (55) స్టేషన్ ఆవరణలోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ రెండు ఘటనలు మరువక ముందే తాజాగా మరో సంఘటన చోటు చేసుకుంది. యూసుఫ్‌గూడ ఫస్ట్ బెటాలియన్ కానిస్టేబుల్ దోసపాటి బాలరాజు (45) గుండెపోటుతో మృతి చెందారు. 2012 బ్యాచ్‌కు చెందిన బాలరాజు బెటాలియన్‌లోని ఆర్మ్స్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అథారిటీ విభాగంలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఆయన గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. దీంతో తన స్వస్థలమైన భువనగిరికి సెలవుపై వెళ్లాడు. అక్కడే ఇంటి వద్ద గుండెపోటు రావడంతో కుటుంబ సభ్యులు స్థానిక దవాఖానకు తరలించి, ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన చికిత్స కోసం నగరంలోని దవాఖానకు తరలిస్తుండగా దారి మధ్యలోనే మృతి చెందారు. ఈ మేరకు బెటాలియన్ అధికారులు తెలిపారు. బాలరాజు మృతితో బెటాలియన్‌లో విషాదఛాయలు అలుముకున్నాయి. 3 రోజుల కిందట కామారెడ్డి జిల్లాకు చెందిన ఎస్సై సాయికుమార్ కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. ఇలా రాష్ట్రంలో పోలీస్ శాఖలోని పలువురు అధికారులు ఒకరి తర్వాత ఒకరుగా ఆత్మహత్యలు చేసుకోవడం చర్చనీయాంశమవుతోంది.

## జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్

**హైదరాబాద్ :** ఏటా కన్నులపండుగగా సాగే 84వ అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్ జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్నది. ఇందుకు గాను ఏర్పాట్లు పూర్తి చేసింది తెలంగాణ ప్రభుత్వం. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం.

## సర్కార్‌పై తిరుగుబాటు

-మొదటిపేజీ తరువాయి

ఏకంగా వేలసంఖ్యలో కార్మికులు, చిరుద్యోగులు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు, పంచాయతీ కార్మికులు మ్మెబాట పట్టారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆందోళనలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఆశా కార్యకర్తలు ఏకంగా ఒకడుగు ముందుకేసి బస్సుయాత్రకు శ్రీకారం చుట్టారు.

అమలు సాధ్యంకాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినప్పటికీ ఆ హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైంది. దీంతో కార్మిక సంఘాలు పెద్దఎత్తున నిరసన గళం వినిపిస్తున్నాయి. పంచాయతీ కార్మికులు తాజాగా సమ్మె నోటీసు ఇచ్చి రెండ్రోజులు సమ్మెలో పాల్గొన్నారు. నెలనెలా వేతనాలు ఇవ్వలేని పరిస్థితుల్లో కాంగ్రెస్ సర్కారు ఉండడంతో వ్యతిరేకత కూడగట్టుకున్నది. సర్వశిక్షా ఉద్యోగులు గత 20 రోజులుగా కలెక్టరేట్ వద్ద పెద్దఎత్తున సమ్మె చేస్తున్నారు. దీంతో 23 కస్తూర్బాగాంధీ స్కూళ్లు మూతబడ్డాయి. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు.

**రైతు రుణమాఫీ అంతంత మాత్రమే..**

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో విఫలమైంది. రూ.2 లక్షల వరకు తీసుకున్న రైతు రుణాలనుమాఫీ చేస్తామన్న సీఎం రేవంత్‌రెడ్డి నేటికి 50 శాతం కూడా మాఫీ చేయలేదు. దీంతో రైతులు రోడ్డెక్కారు. అయినా ప్రభుత్వం నుంచి స్పందన లేదు. రైతుభరోసా మీద కూడా విధివిధానాలు కూడా ప్రకటించకపోవడంతో యాసంగి పంట తర్వాత రైతులు మళ్లీ రోడ్డెక్కనున్నారు.

**కార్మికులకు అండగా ఎర్రజెండాలు..**

ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతుగా నిలిచిన ఎర్రజెండాలు.. అధికారంలోకి వచ్చాక హామీలు అమలు చేయకపోవడంతో కార్మికుల పక్షాన నిలబడుతున్నాయి. దీంతో సమ్మెలు చేస్తున్న కార్మికులకు, ఉద్యోగులకు మద్దతు తెలుపుతున్నాయి. జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్నా ఉపయోగంలేదని తాజాగా సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు ఆరోపణ కూడా చేశారు. మరోవైపు పంచాయతీ కార్మికులకు అండగా ఉంటున్నామని సీపీఐ అనుబంధ సంఘమైన ఏఐటీయూసీ నాయకులు అంటూ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. మినీ అంగన్‌వాడీలకు జీతాలు ఇవ్వడం లేదని, మధ్యాహ్న భోజనవర్కర్లకు పెండింగ్ బిల్లులు ఇవ్వలేదని, సెకండ్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించలేదని దుయ్యబడుతున్నారు.

# రాములమ్మకు కలిసి రాని కాలం



**హైదరాబాద్ :** రాజకీయాల్లో రాణించలేని నేతలకు మనకు కొదవలేదు. అయితే అలా వచ్చి ఇలా రాజకీయాల నుంచి “తెర”మరుగైన వారు అనేక మంది ఉన్నారు. వారిలో లేడీ సూపర్ స్టార్ విజయశాంతి ఒకరు. సినీ రంగంలో ఒక వెలుగు వెలిగిన విజయశాంతి రాజకీయ రంగంలో మాత్రం పెద్దగా రాణించలేకపోయారు. కేవలం ఒకే ఒక్కసారి ఆమె పార్లమెంటు సభ్యురాలిగా గెలిచారు. ఆమె యాటిట్యూడ్ కూడా ఇందుకు కారణమని అనుకోవాలి. విజయశాంతిని ఏ పార్టీ ఓన్ చేసుకోకపోవడానికి కారణం కూడా అదేనంటారు. కేవలం ఎన్నికల సమయంలోనే ఆమె కనిపించడం, తర్వాత ఇంటికే పరిమితమవ్వడం దశాబ్దాలుగా జరుగుతున్నదే. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఏదైనా పదవి వస్తుందని భావించినా విజయశాంతి గురించి పట్టించుకునే వారే పార్టీలో లేరన్నది వాస్తవం. విజయశాంతి దాదాపు అన్ని పార్టీలూ మారారు. తొలుత బీజేపీ నుంచి రాజకీయాల్లోకి వచ్చిన విజయశాంతి తర్వాత ఆ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణలో సొంతంగా పార్టీ పెట్టారు. తల్లి తెలంగాణ పార్టీ పేరుతో ఆయన జనంలోకి వెళ్లారు. కానీ జనం ఆదరించలేదు. అయితే తెలంగాణ ప్రత్యేక ఉద్యమం జోరుగా సాగుతున్న సమయంలో ఆ పార్టీని అప్పటి టీఆర్ఎస్ లో విలీనం చేశారు. కేసీఆర్ ఆమెను ఆదరించి దగ్గరకు తీశారు. మెదక్ ఎంపీని చేశారు. అయితే కేసీఆర్ తో సఖ్యతగా ఉండలేకపోయారు. అదే అక్కడే ఉండి ఉంటే పదేళ్ల పాటు ఏదో ఒక పదవి విజయశాంతిని వరించేది. కానీ తన యాటిట్యూడ్ మూలంగానే ఆమె పార్టీని వదిలి బయటకు వచ్చేశారు. తర్వాత మళ్లీ కాంగ్రెస్ లో చేరారు. అక్కడ కూడా నిలకడగా ఉండలేదు. కనీసం గాంధీభవన్ కు రావడానికి కూడా విజయశాంతికి మనసొప్పలేదు. అయినా 2018 ఎన్నికల్లో విజయశాంతికి ప్రచార కమిటీ బాధ్యతలను అప్పగించారు. కానీ తర్వాత మళ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే పార్టీ మారారు. తిరిగి బీజేపీ చెంతకు చేరారు. కొన్నాళ్లు బీజేపీలో కొనసాగిన విజయశాంతి తర్వాత మరోసారి కాంగ్రెస్ పార్టీలో చేరిపోయారు. కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల సమయంలో ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ను అధికారంలోకి రానివ్వకూడదంటూ ఆమె బాగానే తిరిగారు.

అయితే మొత్తం మీద 2023 ఎన్నికల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. తనకు ఏదో ఒక అవకాశం వస్తుందని భావించినా ఇంత వరకూ ఆమెను పట్టించుకునే వారు లేరు.. అప్పుడప్పుడు సోషల్ మీడియాలో ట్వీట్ చేస్తూ నేనున్నానంటూ ఆమెచెబుతున్నా మెదక్ జిల్లా నేతలు కూడా విజయశాంతిని పట్టించుకోవడం లేదు. రాహుల్ గాంధీ వచ్చినా ఆమె కలవడానికి ఇష్టపడరు. అలాగే పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనరు. కానీ పదవి కావాలంటారు. అందుకు ఎవరు మాత్రం అంగీకరిస్తారు? విజయశాంతికి రానున్న కాలంలో ఏ పదవి వచ్చే అవకాశం లేదు. అధికారంలోకి తాను ఉన్న పార్టీ వచ్చినా, ఆమెకు రాజకీయంగా ఉపయోగం లేదు. నేతలు కూడా ఆమెవల్ల ఉపయోగమేంటన్న నిర్ణయానికి వచ్చినట్లుంది. కాంగ్రెస్ లో ఇప్పటికే హేమాహేమీలు పదవుల కోసం వెయిటింగ్ లో ఉన్నారు. విజయశాంతికి మాత్రం ఎలాంటి పదవి దక్కే అవకాశం లేదన్నది మాత్రం తెలంగాణ రాజకీయాలు చూసిన వారికి ఎవరికైనా అర్థమవుతుంది.

## నూతన సంవత్సర వేడుకలు శృతిమించితే కఠిన చర్యలు... సీఐ కిరణ్



సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.

నూతన సంవత్సర వేడుకలను ప్రశాంతంగా ఆనందంగా జరుపుకోవాలి అని, ప్రజల శాంతి, భద్రతలు దృష్టిలో పెట్టుకొని వేడుకలు నిర్వహించుకోవాలని,ఎట్టి పరిస్థితిలోనూ ప్రజలకు ఇబ్బంది పడే అసౌకర్యాలు కలుగ చేయవద్దు అని, తాగి వాహనాలు నడపవద్దు అని, వేడుకలను రాత్రి ఒంటి గంటలోపు ముగించాలని, అధిక శబ్దంతో ఫైర్ క్రాకర్స్ పాటలు ఉపయోగించవద్దని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత భద్రత కాపాడుకోవాలని, ప్రైవేటు వేడుకల నిర్వహణలో చట్టాలకు అనుగుణంగా వ్యవహరించాలని ఆయన తెలిపారు. ఎవరైనా శృతి మించితే కఠిన చర్యలు ఉంటాయని, రాత్రి మొత్తం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా ఉంటాయని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది ఉన్న 100కు కాల్ చేసి విషయం తెలియజేయాలని కోరారు. ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## గణపతి దుర్గమాత ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న మట్టా.



సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల,శ్రీ విజయ గణపతి దుర్గామాత దేవాలయం 6వ వార్షికోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఆయనను సాదరంగా ఆహ్వానించి, ప్రత్యేక పూజలు ఏర్పాటు చేసినారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) కోలగట్ల చెన్నకేశవరావు ,కావేటి అప్పారావు, జల్లిపల్లి వాసుదేవరావు, బత్తుల నారాయణ, కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్, యామాల ముత్యాలరావు, , కొండపల్లి పాల్గొనుడు, పారేపల్లి బాలాజీ, షేక్ సుభాని, నడ్డి రాంబాబు, సోయం వెంకటేశ్వరావు, కోడపాక గాంధీ, కాలసాని నాగేశ్వరరావు, కువరపు శివ, వాడే మల్లేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులు సత్వరమే పరిష్కరించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ సంబంధిత జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. పెనుబల్లి మండలం మర్లకుంట గ్రామానికి చెందిన జే. కోటేశ్వర్ రావు తాను ఇంటర్మీడియట్ వరకు చదువుకున్నానని, తనకు అవుట్సోర్సింగ్ లో ఏదైనా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఉపాధి అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కూసుమంచి మండలం పోచారం గ్రామానికి చెందిన కె. రమేష్ తన తాత గారు పోచారం గ్రామానికి వి.ఆర్.ఏ. గా పనిచేసి ఆ ఉద్యోగం తన తండ్రికి ఇచ్చారని, ప్రస్తుతం తన తండ్రికి ఆరోగ్యం బాగా లేనందున ఈ ఉద్యోగాన్ని తనకు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ పరిపాలన అధికారికి రాస్తూ అవకాశం మేరకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామానికి చెందిన డి. మల్లిఖార్జున్ రావు గత పది సంవత్సరాలుగా గ్రామ పంచాయతీలో పంప్ ఆపరేటర్ గా పని చేస్తున్నానని, 2021 లో అనారోగ్య కారణంగా పంచాయతి కార్యదర్శికి లేఖ రాసి సెలవు తీసుకున్నానని, ప్రస్తుతం తనకు గ్రామ పంచాయతీలో మల్టీ పర్పస్ వర్కర్ గా ఉద్యోగం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా పంచాయతీ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరం 43వ డివిజన్ ఎన్.ఎస్.పి. రోడ్డుకు చెందిన ఎం. రమాదేవి తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఈఈ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# గోపాలమిత్ర పశు వైద్య శిబిరం విజయవంతం

కల్లూరు డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని బత్తులపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు పశుగణాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహించిన గోపాలమిత్ర ఉచిత పశువైద్య శిబిరాన్ని మండల పశువైద్యాధికారి డా.కె.మమత ప్రారంభించారు.ఈ శిబిరంలో గర్భకోశ వ్యాధులకు సంబంధించి 38 పశువులకు చికిత్స చేసినట్లు,56 దూడలకు నట్టల నివారణ మందులు తాగించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డా.మమత మాట్లాడుతూ చలికాలం ప్రారంభమైందున గేదెలు ఎక్కువగా ఎదకు వస్తాయని,పశువులు ఎదకు వచ్చినప్పుడు అరవడం,బెదురుగా చూడడం,చిరు మూత్రం పోయడం, పలుచని తీగలు వేయడం లాంటివి చేస్తాయని,పాడిరైతులు సకాలంలో ఎదను గుర్తించి సమీప పశు వైద్యశాలలో గాని గోపాల మిత్రులచే గాని కృత్రిమగర్భధారణ చేయించాలని తద్వారా మేలుజాతి పశు సంతతిని పొందవచ్చునని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలోని వీఎల్ఓ శ్రీనివాసరావు,గోపాలమిత్ర సూపర్వైజర్ తుమ్మల వెంకటేశ్వర్లు,నాగిరెడ్డి,ఖమ్మంపాటి అప్పారావు కృష్ణ ప్రసాద్,బి వెంకటేశ్వర్లు,పి వెంకటేశ్వర్లు విజయ్ కుమార్,రైతులు పాల్గొన్నారు.

# సాయిస్ఫూర్తిలో క్యాంపస్ రిక్రూట్ మెంట్.

సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.



మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల లో డ్రీమ్ డెవ్ టెక్నాలజీస్ హైదరాబాద్ వారిచే సోమవారం క్యాంపస్ రిక్రూట్మెంట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ కు బీటెక్ చివరి సంవత్సరం చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్థులు,ఎంబీఏ చదువుతున్న చివరి సంవత్సరం విద్యార్థులు మొత్తం 90 మంది హాజరైనట్లు,కళాశాల ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ డి.ఎన్.వి కృష్ణారెడ్డి తెలియజేశారు. ఈ ఇంటర్వ్యూలు టెక్నికల్ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, హెచ్ఆర్ ఇంటర్వ్యూల ద్వారా 10మంది విద్యార్థులను ఎంపిక చేయటం జరిగింది. ఈ విద్యార్థులు వారి విద్యా అర్హతలు పూర్తయిన వెంటనే ఉద్యోగాల్లో జాయిన్ అవ్వవచ్చు,అని మేనేజింగ్ డైరెక్టర్,హెచ్ ఆర్ లు తెలియజేశారు. వీరికి నెలకి వేతనం 21,500 రూపాయలు గా నిర్ధారణ చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఊటుకూరి శేషారత్నం మాట్లాడుతూ విద్యార్థులు పట్టుదలతో చదివితే ఉద్యోగాలు వాటి అంతటికీ అవే వస్తాయి అని, ఈ రిక్రూట్మెంట్లో విద్యార్థులు అవగాహన పెంచుకొని, కంపెనీ ఆఫర్లను అందిపుచ్చుకోవాలని సూచించారు.10 మంది ఉద్యోగాలు అర్హత సాధించడం పట్ల,కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ రాజ్యసభ సభ్యులు, హెట్రోఫార్మస్యూటికల్స్ కంపెనీ అధినేత డాక్టర్ బండి పార్థసారధి రెడ్డి, విపాసన ఎడ్యుకేషనల్ ట్రస్ట్ చైర్మన్ బండి అన్విద ఉద్యోగాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# వృద్ధులకు చీరలు పంపిణీ చేసిన కొనకళ్ళ సుధా.

సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.



పట్టణంలోని గుడిపాడు రోడ్లో గల వృద్ధ వితంతువులకు,అనువంశిక వైద్యురాలు కొనకళ్ళ సుధ సోమవారం చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాటి మనిషికి సాయం చేస్తూ, నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుదామని కొంతమంది కి ఈ చీరలు పంపిణీ చేశానని, నిరుపేదలకు సేవ చేసేటప్పుడు ఎంతో ఆనందంగా ఉంటుందని, ఇలా కొన్ని సంవత్సరాలు నుండి సుధా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నానని అన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలను "సంతోషంగా జరుపుకోవాలి"

-గంజాయి మరియు డ్రగ్స్ వినియోగం పై ఉక్కుపాదాం

-31 రాత్రి విస్తృతంగా తనిఖీలు...

-నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవు

-వివిం బంజర ఎస్ ఐ : కే వెంకటేష్

పెనుబల్లి, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి) :

నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని వివిం బంజర ఎస్ ఐ కే వెంకటేష్ కోరారు. ఈ సందర్భంగా ఎస్ ఐ కే వెంకటేష్ మాట్లాడుతూ ఈ రోజు రాత్రి పెనుబల్లి మండల పరిధిలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవన్నారు. పోలీస్ సూచనలు బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం. మైనర్లు, యువకులకు బైకులు ఇవ్వడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుంది. కావున తల్లి దండ్రులు మైనర్ యువకులకు బైకులు ఇవ్వవద్దు. ఏదైనా ప్రమాదం జరిగితే మీ కుటుంబ సభ్యులకు శోకాన్ని మిగిలిస్తారని, కావున యువత ఎవరూ కూడా త్రిబుల్ రైడింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేయకూడదు. త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడవడం శబ్ద కాలుష్యం చేస్తూ ఇతరులను ఇబ్బంది పెడితే



వాహనాలు సీజ్ చేయనున్నారు. అధిక వేగంతో వాహనాలు నడపడం వల్ల ప్రమాదు జరుగుతాయి. కావున నెమ్మదిగా నడపాలి. మద్యం తాగి వాహనాలు నడపొద్దు. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ తనిఖీలు చేపట్టి కేసులు నమోదు చేస్తాము. గుంపులు గుంపులుగా రోడ్లపై కేకలు వేస్తే తిరగడం, వాహోనాలతో ర్యాలీగా వెళ్లడం చయరాదు. పెనుబల్లి మండల ప్రజలు పైన తెలియజేయబడిన నిబంధనలు తప్పకుండా పాటిస్తూ సంబంధిత పోలీస్ ల కి సహకరించగలరని కోరారు.

# నూతన సంవత్సర వేడుకల్లో పటిష్టమైన భద్రత పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

నూతన సంవత్సర వేడుకలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసుశాఖ పటిష్టమైన భద్రత ఏర్పాట్లు చేయడం జరిగిందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని హార్దిక శుభాకాంక్షలు తెలుపుతూ ..ఖమ్మం కమిషనరేట్ లో శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా సున్నితమైన ప్రాంతాలలో పోలీసు పికెట్‌లతో పాటు మతపరమైన ప్రార్థనా స్థలాలు, ప్రధాన రహదారులు, సినిమా థియేటర్లు, లకారం ట్యాంక్‌బండ్, వెలుగుమట్ల అర్బన్ పార్కు తదితర పబ్లిక్ పార్కుల్లో పోలీసు పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా యువత ర్యాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్. తగ్గించేందుకు ప్రధాన రహదారులపై వెహికల్ చెకింగ్ నిర్వహించాలని, బాణసంచా పేల్చడాన్ని నిషేధించాలి..పోలీస్ అధికారులకు ఆదేశించిట్లు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని నూతన సంవత్సర మొదటి రోజు ఏ కుటుంబం విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవాల్సిందిగా సూచించడం జరుగుతుందని అన్నారు. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ యుక్త వయసు పిల్లలకు, మరీ ముఖ్యంగా మైనర్ పిల్లలకు, బైక్స్/కార్లను ఇస్తే అయా వాహనాలను నిర్లక్ష్యంగా లేక మద్యం,మత్తు పదార్థాలు సేవించి నడపడం వలన ప్రమాదం జరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ విషయంలో తల్లితండ్రులు అప్రమత్తతో ఉండాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా డ్రంకెన్ డ్రైవింగ్ తనిఖీలు తో పాటు ప్రమాదకరంగా వాహనాలు నడిపేవారు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. కాబట్టి 31వ తేదీ అర్ధరాత్రి ఒంటిగంట తరువాత ఎవరైనా రోడ్లపై



అనవసరంగా సంచరిస్తూ ఉండే వారిపై న్యూసెన్స్ కేసు బుక్ చేసి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దయచేసి ప్రజలందరూ ఈ విషయాన్ని గమనించి వేడుకలను అర్ధరాత్రి ఒంటిగంటలోపు పూర్తిచేసుకుని ఇళ్లకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అంతేకాకుండా నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చట్టప్రకారం వారిపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. పూర్తి శాంతియుత, ఆహ్లాదకరమైన వాతావరణం లో నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర సమయంలో డయల్ 100 చేయాలని సూచించారు.

# నూతన సంవత్సర వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

ఎస్ ఐ ఎన్, రాజారాం.

కారేపల్లి డిసెంబర్ 30, ప్రజా జ్యోతి:

సింగరేణి మండల పరిధిలోని ప్రజలందరూ 2025 నూతన సంవత్సర వేడుకలు నేటి రాత్రి నుంచి ప్రశాంతంగా ఎలాంటి అలజడులు లేకుండా జరుపుకోవాలని కారేపల్లి ఎస్సై ఎన్. రాజారాం సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి మండలంలో అన్నిచోట్ల పోలీసులు పకడ్బందీగా డ్రంక్ అండ్ డ్రైవ్, ఎన్ఫోర్స్మెంట్ చేస్తున్నాము. నూతన సంవత్సర వేడుకలలో డీజేలు నిర్వహించడం నిషేధం, పబ్లిక్ ప్లేస్ నందు, రోడ్ల యందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించకూడదు. ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా నూతన సంవత్సర వేడుకలు చేసుకోకూడదు.మద్యం సేవించి వాహనాన్ని నడపకూడదు. షాపులు అన్నీ కూడా రాత్రి 10 గంటల వరకే అనుమతిస్తాము, ఆ తర్వాత షాపులు మూసి వేయవలెను. పై విషయాలను ఎవరైనా అతిక్రమించిన సో వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడునని ఆయన తెలిపారు.




# క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ కొరకు జనవరి 6లోగా దరఖాస్తు చేసుకోవాలి

-జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కె. రవిబాబు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఇంటర్మీడియట్ ఎం.ఎల్.టి. ఒకేషనల్ కోర్సులలో మార్చి 2020 సంవత్సరం నుండి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులకు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్ షిప్ శిక్షణ సత్తుపల్లి, మధిర, తిరుమలయపాలెం ఏరియా ఆసుపత్రిలలో అందించనున్నట్లు, శిక్షణకు ఎంపికైన వారు ఒక వేయి రూపాయలు డి.డి. రూపంలో చెల్లించాలని, గతంలో దరఖాస్తు చేసుకోని, ఎంపిక కాని వారు కూడా తాజాగా దరఖాస్తు చేసుకోవచ్చని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కే. రవి బాబు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల విద్యార్థిని, విద్యార్థులు తమ బయోడేటా ఫారంతో పాటు పది రూపాయల పోస్టల్ స్టాంప్ అతికించిన స్వంత చిరునామా కవర్, సర్టిఫికెట్స్ జిరాక్స్ కాపీలను జతపరిచి కలెక్టరేట్ లోని జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి కార్యాలయంలో జనవరి 6 లోగా అందజేయాలని రవిబాబు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పి ఆర్ టి యు క్యాలెండర్ ఆవిష్కరణ.



కారేపల్లి, డిసెంబర్ 30, (ప్రజా జ్యోతి:

సింగరేణి మండలం కేంద్రంలోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల ఆవరణ నందు 2025 సంవత్సరం సింగరేణి మండల శాఖ పి ఆర్ టి యు క్యాలెండర్ ను ఎంఇఒ %జ%.జయరాజు , నోడల్ అధికారి %ఖ%.శ్రీనివాసరావు ల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బాలిన వెంకటరెడ్డి, ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ మంగీలాల్ మండల బాధ్యులు కమల, సాల్మన్ రాజ్, కనకరాజు, నరసింహా, సాదిక్ పాషా తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కేంద్ర సహకార బ్యాంక్

- క్యాలెండర్ అండ్ డైరీ ఆవిష్కరణ



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

జిల్లా కేంద్ర సహకార బ్యాంక్, ఖమ్మం ప్రధాన కార్యాలయం లో 2025 నూతన సంవత్సరమునకు గాను నూతన క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించిన ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ అధ్యక్షులు దొండపాటి వెంకటేశ్వరరావు.ఈ కార్యక్రమం లో పాలకవర్గ సభ్యులు, బ్యాంకు సీఈఓ, నాబార్డ్ డిడిఎమ్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# చాంపియన్ హర్యానా స్టీలర్స్

-చాంపియన్ హర్యానా స్టీలర్స్- ఫైనల్లో పట్నా పైరేట్స్‌పై ఘన విజయం




ప్రజా జ్యోతి పుణె (మహారాష్ట్ర) :

హర్యానా స్టీలర్స్ ప్రొ కబడ్డీ లీగ్ 11వ సీజన్ చాంపియన్‌గా నిలిచింది. ఆదివారం పుణెలో జరిగిన పీకెఎల్ 11 ఫైనల్లో మూడు సార్లు చాంపియన్ పట్నా పైరేట్స్‌పై 32-23తో హర్యానా స్టీలర్స్ ఘన విజయం సాధించింది. గత సీజన్ ఫైనల్‌కు చేరినా టైటిల్‌కు అడుగు దూరంలో నిలిచిపోయిన హర్యానా స్టీలర్స్.. ఈసారి వదల్లేదు. ఆరంభం నుంచీ దూకుడుగా ఆడిన స్టీలర్స్ కూతలో, పట్టులో పైరేట్స్‌పై పైచేయి సాధించింది. 15-12తో ప్రథమార్ధంలో ముందంజ వేసిన స్టీలర్స్.. ద్వితీయార్ధంలో మరింత దూకుడు చూపించింది. పట్నాను ఓ సారి ఆలౌట్ చేసి తిరుగులేని ఆధిక్యం సాధించింది. స్టీలర్స్ తరఫున శివమ్ (9), మహ్మద్‌రెజా (7), వినరు (6), రాహుల్ (3), జైదీప్ (2) సమిష్టిగా మెరిశారు. పట్నా పైరేట్స్ ఆటగాళ్లలో గుర్దీప్ (6), దేవాంక్ (5), అయాన్ (3) మెరిసినా..9 పాయింట్ల తేడాతో పరాజయం తప్పలేదు. హర్యానా స్టీలర్స్‌కు ఇది తొలి టైటిల్ విజయం.

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు



అల్లూరు,డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):

ఐసిడిఎస్ కల్లూరు ప్రాజెక్ట్ సిడిపిఓ నిర్మల జ్యోతి కేక్ ను కట్ చేసి నూతన సంవత్సర వేడుకలలో పాల్గొన్నారు. కల్లూరు సెక్టార్ సూపర్వైజర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో కల్లూరు ఆరు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన సెక్టార్ మీటింగ్లో సిడిపిఓ నిర్మల జ్యోతి నూతన సంవత్సరం సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసిన అనంతరం మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీలు,బాలింతలు, చిన్నారులకు అందించే సేవలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. చిన్నారులకు మన సంస్కృతి, సాంప్రదాయాలు,పండుగలు విశిష్టత తెలియజేసే విధంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు.

# సధర్ల్యాండ్ కు యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



ప్రముఖ బహుళజాతి సంస్థ సదర్ ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ కు తమ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గత వారం వర్చువల్ గా నిర్వహించిన అర్హత పరీక్షలో సి.యస్.ఈ మరియు ఈ.సి.ఈ కు చెందిన 14 మంది విద్యార్థులు ఎంపికైనట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఉద్యోగం చేసే ప్రదేశంలో క్రమశిక్షణ కలిగి ఉండాలని సూచించారు. కన్సల్టెంట్ అసోసియేట్ ఉద్యోగానికి గాను నిర్వహించిన ప్లేస్మెంట్లో గ్రూప్ డిస్కషన్ మరియు పర్సనల్ ఇంటర్వ్యూలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులను ఎంపిక చేశారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు వార్షిక వేతనంగా 2.40 నుండి 2.70 లక్షల రూపాయలు అందుతుందని వారు తెలిపారు. టెక్నికల్ నాలెడ్జ్ తో పాటు ఆంగ్ల భాష పై కూడా పట్టు సాధించాలని, కమ్యునికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ లో మెళకువలు నేర్చుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాఎఎ జి. రాజ్ కుమార్ తెలిపారు. ప్రస్తుత తరుణంలో బహుళజాతి కంపెనీలలోనే కాకుండా మధ్య స్థాయి కంపెనీలలోను ఆంగ్లం తప్పని సరి అయ్యిందని అని తెలుపుతూ విద్యార్థులు మొదటి సంవత్సరం నుండి సబ్జెక్టుతో పాటు కమ్యునికేషన్ పై దృష్టి సారించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సధర్ల్యాండ్ గ్లోబల్ సర్వీసెస్ హెచ్.ఆర్. అనుషా తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, డా? యస్. శ్రీనివాసరావు, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ స్మైల్'-XI కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

-ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




రాష్ట్ర వ్యాప్తంగా బాల కార్మికులు, తప్పిపోయిన పిల్లలను గుర్తించడం,అక్రమ రవాణా కు గురైన చిన్నారులను రక్షించి,వారికి పునరావాసం కల్పించేందుకు చేపడుతున్న 'ఆపరేషన్ స్మైల్'-%శ×% కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ రెమా రాజేశ్వరి అన్నారు. 2025 జనవరి 1 నుంచి 31 వరకు నిర్వహించే పదకొండవ 'ఆపరేషన్ స్మైల్' కార్యక్రమంలో భాగంగా జిల్లాల పోలీసు, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమం, కార్మిక, విద్య , ఆరోగ్య శాఖలు, చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్, ఎన్జీవో అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఖమ్మం పోలీస్ కమిషనరేట్ నుండి అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమెన్ సేఫ్టీ వింగ్ డీఐజీ మాట్లాడుతూ... బాలకార్మికులు, చిన్నారుల దుర్భర స్థితిలో ఉండే ప్రాంతాలను తెలుసుకొని వాటిని బ్లాక్ స్పాట్?లుగా గుర్తించి చిన్నారులను విముక్తి కలిగించాలన్నారు. ప్రధానంగా రైల్వేస్టేషన్లు, బస్?స్టేషన్లు, ట్రాఫిక్ కూడళ్లు, మెకానిక్ షాపులు, ఇటుక బట్టీలు, టీస్టాళ్ళు, దుకాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఆపరేషన్ స్మైల్?లో చైల్డ్ ట్రాక్ పోర్టల్, ముఖ కవళికలను గుర్తించే దర్పణ్ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా సత్ఫలితాలనిచ్చిందని అన్నారు. అనేక మంది తప్పిపోయిన పిల్లలను దర్పణ్ అప్లికేషన్ సాయంతో గుర్తించి తల్లిదండ్రులకు అప్పగించారని? అన్నారు. ఇతర రాష్ట్రాల చిన్నారుల వివరాలు సేకరించి తల్లిదండ్రులకు అప్పగించారని అన్నారు. పిల్లలను అక్రమంగా తరలించే వారిపై పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారని అన్నారు. పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆధ్వర్యంలో చిన్నారులను రక్షించేందుకు ఒక్కొక్క డివిజన్ లో ఒక సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు ఏఎస్సై ఇద్దరు కానిస్టేబుళ్లు (మహిళా అధికారితో సహా)తో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందాలు తనిఖీలు చేస్తున్నట్లు




అడిషనల్ డీసీపీ నరేష్ కుమార్ తెలిపారు. మైనర్లను ఇంటి పనిలో పెట్టుకుంటే చర్యలు తప్పవని అన్నారు.

# జాతీయ ఫెన్సింగ్ పోటీలకు 24 మంది ఎంపిక

ప్రతినిధి ప్రజా జ్యోతి హైదరాబాద్



జాతీయ ఫెన్సింగ్ పోటీలకు 24 మంది ఎంపిక హైదరాబాద్ : జాతీయ ఫెన్సింగ్ చాంపియన్‌షిప్ పోటీలకు తెలంగాణ నుంచి 24 మంది ఫెన్సర్లు ఎంపికయ్యారు. డెక్కన్ ఫెన్సింగ్ క్లబ్‌లో జరిగిన క్యాడెట్ అండర్-17 సెలక్షన్ ట్రయల్స్‌లో 49 మంది పోటీపడగా, ప్రతిభావంతులైన జాతీయ పోటీలకు ఎంపిక చేశారు. 'ఫెన్సింగ్ క్రీడకు ఉజ్వల భవిష్యత్ ఉంది. క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు అభివృద్ధి చెందితేనే భారత్ క్రీడా దేశం ఎదుగుతుందని' హెచ్‌సీఏ అధ్యక్షుడు జగన్ అన్నారు. జాతీయ పోటీలకు ఎంపికైన ఫెన్సర్లను సెలెక్షన్ కమిటీ సభ్యుడు ఎల్.సందీప్ కుమార్ జాదవ్ అభినందించారు.

# తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం సంకల్పం

-సూరంశెట్టి కిషోర్

-ప్రజా ప్రభుత్వంలో రైతుకు భరోసా

-పంచాయతీ ఎన్నికలకు గ్రామ కాంగ్రెస్ నాయకులు సిద్ధంగా ఉండండి

మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మధిర మండల పరిధిలోని మాటూరు గ్రామంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఇటికెల కృష్ణారావు అధ్యక్షతన క్లస్టర్ ఇన్చార్జులు దారా బాలరాజు, కర్నాటి రామారావు ఆధ్వర్యంలో క్లస్టర్ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ పాల్గొని గ్రామ కాంగ్రెస్ నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రివర్యులు గౌరవనీయులైన మల్లు భట్టి విక్రమార్క మదిర మండలాన్ని అభివృద్ధిలో పరచటంలో భాగంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే వందల కోట్ల రూపాయలతో లింకు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు అని అన్నారు, ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేశారని అన్నారు, మధిర పట్టణంలో అండర్ డ్రైనేజ్ నిర్మాణానికి 120 కోట్ల రూపాయలు మంజూరు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన వెంటనే ఉచిత విద్యుత్, ఉచిత బస్సు వెంటనే అమలు చేసిందన్నారు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం కార్యచరణ చేపడుతుందన్నారు. భట్టి విక్రమార్క గారి మానసపుత్రిక అయినటువంటి ఇందిరమ్మ డైరీ పనులను శరవేగంగా ప్రారంభించి మహిళలను మహారాణులను చేయాలని ప్రణాళిక రూపొందించారు అన్నారు, దేశంలో ఏ రాష్ట్రాలు చెయ్యని విధంగా తెలంగాణ రైతులు దేశానికి ఆదర్శంగా ఉండేలా ప్రజా ప్రభుత్వం తొలి ఏడాదిలోనే రెండు లక్షల వరకు రైతు రుణమాఫీ కింద రెండు నెలల వ్యవధిలోనే 21 వేల కోట్ల రూపాయల నగదును రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్టు తెలిపారు.రాష్ట్ర బడ్జెట్లో వ్యవసాయం అనుబంధ రంగాలకు 72,659 కోట్లు కేటాయించినట్లు తెలిపారు.ప్రజా ప్రభుత్వం రైతు భరోసా ఇచ్చేందుకు కట్టుబడి ఉంది అని పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుందని తెలిపారు.





పంటలకే కాదు రైతు కుటుంబానికి భరోసాగా నిలిచేందుకు రైతు బీమా పథకం కింద రైతుల పక్షాన ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుంది అన్నారు. మండలం లోని కాంగ్రెస్ గ్రామ శాఖ నాయకులు పంచాయతీ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని గ్రామాల్లో తిరిగి ప్రజా ప్రభుత్వం ఇచ్చిన సంక్షేమ పథకాలు ప్రజలందరికి అందేలా చూడాలని ఈ సందర్భంగా నాయకులకు దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య సైదల్లిపురం మాజీ సర్పంచ్ పులి బండ్ల చిట్టిబాబు మాటూరు గ్రామ కాంగ్రెస్ నాయకులు పుట్టా పుల్లారావు, కొంగల ప్రసాద్, కొంగల భాస్కర్, కోటేశ్వరరావు, శ్రీనివాస్ రాజు, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రాంబాబు సత్యనారాయణ మొదలగువారు పాల్గొన్నారు

# అమీత్ షా రాజ్యాంగ ద్రోహి పదవి నుంచి వెంటనే తప్పుకోవాలి

-వామపక్షనేతల డిమాండ్

-దిష్టిబొమ్మదగ్ధం

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ను పార్లమెంట్లో కించపరిచే విధంగా మాట్లాడిన అమిత్ షా రాజ్యాంగ ద్రోహి అని వామపక్షనేతలు ఆరోపించారు. ఆయనకు పదవిలో కొనసాగే కనీస అర్హత లేదని పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. సి.పి.ఐ, సి.పి.ఎం., సి.పి.ఎం (ఎం.ఎల్) మాస్ లైన్, సి.పి.ఐ (ఎం.ఎల్) ఎన్డీ ఆధ్వర్యంలో సోమవారం సి.పి.ఐ కార్యాలయం నుండి ప్రదర్శనగా వెళ్ళి బైపాస్ రోడ్ లో అమిత్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వామపక్షాల నేతలు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సబ్బండ వర్గాల అందరికీ హక్కులు, సంక్షేమ అర్హతులు కల్పించారని వారు తెలిపారు. భారత రాజ్యాంగం ద్వారా అధికారంలోకి వచ్చిన అమిత్ రాజ్యాంగ నిర్మాతనే కించపరిచారని, ఎం.పి.గా, మంత్రిగా ఆయన కొనసాగే నైతిక హక్కులేదన్నారు. బీజేపీ ఈ దేశానికి ప్రమాదకరంగా మారిందని భారత రాజ్యాంగాన్ని పక్కన పెట్టి పాలన చేయాలనే ప్రయత్నంలోనే బీజేపీనేతలు రాజ్యాంగాన్ని కించపరుస్తున్నారని వారు తెలిపారు. మతోన్మాదం రెచ్చకొట్టడం ద్వారా రాజకీయ లబ్దిపొందుతున్న బీజేపీ లౌకిక వాదానికి తూట్లు పొడుస్తుందన్నారు. అమీత్ రాజీనామా చేయక పోతే పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర



సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, సి.పి.ఎం. జిల్లా కార్యదర్శివర్గసభ్యులు వై. విక్రమ్, మాస్లైన్ జిల్లా కార్యదర్శివర్గసభ్యులు ఆవుల అశోక్, ఎన్డీ నాయకులు రాజేంద్రప్రసాద్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర సమితిసభ్యులు యర్రాబాబు, ఎన్.కె.జానిమియా, ఏపూరి లతాదేవి, కొండపర్తిగోవిందరావు, జిల్లా కార్యవర్గసభ్యులు శింగునర్సింహారావు, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, రావి శివరామకృష్ణ, తోట రామాంజనేయులు, నాయకులు పగిడిపల్లి ఏసు, యద్దపల్లి శంకరయ్య, సి.పి.ఎం నాయకులు మాదినేని రమేష్, యర్రా శ్రీను, నాగేశ్వరరావు, ఎం. ఎల్. నాయకులు, సి.వై.పుల్లయ్య, ఝాన్సీ, శిరోమణి పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు క్యాలెండర్ ఆవిష్కరించిన ఎంఈఓ... వెంకటేశ్వరరావు.




సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.

స్థానిక మండల కేంద్రంలో పి. ఆర్.టి.యు కేలండర్ ను ఎం.ఈ.ఓ చలంచర్ల వెంకటేశ్వరరావు సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నూతన విద్యా సంవత్సరంలో పాఠశాలలను మెరుగైన రీతిలో ఉంచేందుకు,ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. అనంతరం మండల అధ్యక్షులు చింతా కృష్ణయ్య మాట్లాడుతూ క్యాలెండరు మండలంలో, ప్రతి ఉపాధ్యాయ, ఉద్యోగులకు అత్యంత ఉపయోగకరంగా ఉంటున్నాయని, విలువైనటువంటి సమాచారం,మరియు ప్రతి ఉపాధ్యాయుడు ఫోన్ నెంబర్ వల్ల,సమాచారం తెలుసుకొనుటకు, పంపుటకు చాలా అనుకూలంగా ఉంటుందని ఈ నూతన విద్యా సంవత్సరంలో ప్రతి ఒక్కరూ పాఠశాలల అభివృద్ధికి కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, ఉపాధ్యాయులు దమ్మాలపాటి రవికుమార్, చిన్న వెంకటేశ్వరరావు, మహేశ్వర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి, నాగ ఆంజనేయులు, రామారావు,రమేష్ బాబు, రాములు,కిరణ్,నాగ శ్రీనివాస్ రావు,రవి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ వేడుకలు కుటుంబంతో కలిసి జరుపుకోవాలి

-ఎస్ ఐ డి.హరిత



కల్లూరు డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):

మండలంలోని ప్రజలందరూ న్యూ ఇయర్ వేడుకలు ప్రశాంతంగా ఎలాంటి అలజడులు లేకుండా జరుపుకోవాలని ఎస్సై డి హరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే నూతన సంవత్సర వేడుకలకు సంబంధించి మండలంలో అన్నిచోట్ల పోలీసులు పకడ్బందీగా డ్రంక్ అండ్ డ్రైవ్,ఎన్ఫోర్స్మెంట్ చేస్తున్నామని,న్యూ ఇయర్ వేడుకల్లో ఇతరులకు ఇబ్బంది కలిగే విధంగా డీజేలు నిర్వహించడం నిషేధం, పబ్లిక్ ప్లేస్ నందు,రోడ్ల యందు నూతన సంవత్సర వేడుకలు నిర్వహించకూడదని.మద్యం సేవించి వాహనాన్ని నడపకూడదన్నారు.సైలెన్సర్లు తీసి సౌండ్ చేసినా,త్రిబుల్ రైడింగ్ చేసినా,మైనర్లు వాహనాలను నడిపి ఇతరులకు ఇబ్బంది కలిగించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు.ప్రశాంతంగా కుటుంబ సభ్యులతో కలిసి న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని కుటుంబాలన్నీ సంతోషంగా ఉండాలని ఆమె కోరారు.

# పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్యాయత్నం



సత్తుపల్లి డిసెంబర్30 ప్రజా జ్యోతి.

పురుగు మందు తాగి ఓ వ్యక్తి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండల పరిధిలోని రేజర్ల గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ప్రకారం కనుమతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డికి ఇంటి నిర్మాణ స్థలములో సీసీ రోడ్డు నిర్మాణం గత ఆరు నెలల క్రితం చేపట్టగా, సిసి రోడ్డును నిర్మాణ పనులను ఆపి కోర్టును ఆశ్రయించారు. కోర్టులో వివాదం ఉండగా, కొందరు రాజకీయ నాయకులు సోమవారం రోడ్డు నిర్మాణ పనులు చేయగా,మనస్థాపానికి గురైన శ్రీనివాస్ రెడ్డి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, పరస్థితి విషమించటంతో, మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# లైంగిక వేధింపులకు గురిచేసిన వ్యక్తులపై కేసు నమోదు

కల్లూరు డిసెంబర్ 30(ప్రజా జ్యోతి):

లైంగిక వేధింపులకు గురి చేసిన వ్యక్తులపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసిన ఎస్ఐ హరిత. ఆమె తెలిపిన వివరాల ప్రకారం ఒక వివాహిత మహిళను తమ కోరిక తీర్చమంటూ అసభ్యంగా ప్రవర్తించిన ఎలగాల గోపి,తోడేటి సురేష్ అను వారిపై సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ హరిత అన్నారు.

# మంత్రి తుమ్మల ప్రెస్ మీట్ కామెంట్స్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగర వాసులకు పర్యాటక ఆహ్లాదం కోసం వెలుగుమట్ల అర్బన్ పార్క్ అభివృద్ధి ఐదు వందల ఎకరాల్లో ఉన్న వెలుగుమట్ల అర్బన్ పార్క్ ను ఏకో పార్క్ లా అభివృద్ధి చేస్తాం చారిత్రక వారసత్వంకు ప్రతీకగా నిలిచిన ఖమ్మం ఖిల్లా పై రోప్ వే ఏర్పాటు లకారం ట్యాంక్ బండ్ వద్ద శిల్పారామం ఏర్పాటు ప్రతిపాదన మున్నేరు వరద గండం లేకుండా 700 కోట్లతో మున్నేరు ఇరు వైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మాణం 220 కోట్లతో ఫ్లడ్ వాటర్ మళ్లింపు కోసం డ్రైనేజ్ నిర్మాణం ఖమ్మం ప్రభుత్వ మెడికల్ కాలేజ్ వైద్య విద్యా రంగంలో మోడల్ గా నిర్మాణం చేస్తాం రఘునాథపాలెం దశాబ్దాల సాగు నీటి కలను సాకారం చేస్తూ సాగర్ కెనాల్ పై లిఫ్ట్ ఏర్పాటు సంక్రాంతి రోజున మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం కు శంకుస్థాపన ఖమ్మం నగరంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ నా పదవి కాలంలోనే చేయాలనేది నా కోరిక ప్రకాశ్ నగర్ మున్నేరు హై లెవల్ బ్రిడ్జి మరమ్మత్తు పనులు రెండు నెలల్లో పూర్తి.నిజాం కాలం నాటి కాల్వ ఒడ్డు బ్రిడ్జి వద్ద కేబుల్ బ్రిడ్జి నిర్మాణం ఖమ్మం నగరానికి కేబుల్ బ్రిడ్జి ఐకానిక్ గా మార్పు అన్నారు.

# పేదల కల నిజమయ్యేలా ఇందిరమ్మ ఇల్లు









-నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్

పాలేరు డిసెంబర్ 30 ప్రజా జ్యోతి

ఇందిరమ్మ ఇంటి నమూనా పేదవాని కల నిజమయ్యే విధంగా ఉందని పాలేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ రమేష్ అన్నారు. సోమవారం కూసుమంచి మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ మోడల్ హౌస్ ఆయన కూసుమంచిమంత్రి క్యాంపు కార్యాలయం ఇన్చార్జి భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల కలలు నిజం చేసే విధంగా ఇందిరమ్మ ఇంటి నిర్మాణం నమూనా చేసిన పంచాయతీరాజ్ అధికారులను ప్రశంసించారు. ఇంతటి పటిష్టమైన నిర్మాణం చేపడుతున్న కాంట్రాక్టర్ కంచర్ల జీవన్ రెడ్డిని అభినందించారు. మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వేను త్వరగా పూర్తిచేసి లబ్ధిదారుల గుర్తింపు చేపట్టాలని ఎంపీడీవోను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి గుత్తేదారు కంచర్ల జీవన్ రెడ్డి మండల నాయకులు బాసు నాయక్ రవి నాయక్ యూత్ కాంగ్రెస్ నాయకుడు అయిత గాని ప్రభాకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కొండ శ్రీనివాసరావు, శేఖర్ రెడ్డి భగత్ వీడు మాజీ సర్పంచ్ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

- ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించిన చలమాల

పెనుబల్లి, డిసెంబర్ 30, (ప్రజాజ్యోతి):





పెనుబల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వియ్యం బంజర్ నందు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులు చలమాల నరసింహారావు మాట్లాడుతూ గత 55 సంవత్సరాలుగా విద్యార్థుల కోసం ఎస్ఎఫ్ఐ అలుపెరుగని పోరాటం చేస్తుందని, ఎంతోమంది నాయకులను తయారుచేసి సమాజానికి అందించిన సంఘం ఎస్ఎఫ్ఐ అని, ఎస్ఎఫ్ఐ లో ఆనాడు పనిచేసిన మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీ తాత మధు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వరరెడ్డి ఇంకా ఎంతోమంది నాయకులను ఎస్ఎఫ్ఐ తయారు చేసిందని గుర్తు చేశారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు, విద్యార్థి నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బెజవాడ సాయి శేషు, పెనుబల్లి మండల అధ్యక్ష కార్యదర్శులు తేలూరి భాను, స్వామి, సత్తుపల్లి టౌన్ కార్యదర్శి మల్లూరి సత్య, కల్లూరు మండల అధ్యక్ష కార్యదర్శులు ఈలప్రోలు మణికంఠ, ప్రేమ్ కుమార్, తల్లాడ మండల కార్యదర్శి బొల్లం కార్తీక్ నాయకులు బాలచంద్ర, భూపతి, త్రివేణి, స్వాతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.